తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
05 జూలై 2025

పేజీలు : 08

Follow :


## గోదావరి నీటి ప్రభావం పెరిగింది

- **ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**ములుగు ప్రతినిధి, జూలై 04(జనంసాక్షి) :** గోదావరి ప్రభావం పెరిగిందని, ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. శుక్రవారం ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్టను, మంగపేట లోని పొదుమూరు కరకట్టను, వరద తీరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వరద కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సకాలంలో నివాస గ్రామాలను ఖాళీ చేయాల్సిన అవసరం తలెత్తిన పక్షంలో తగిన చర్యలు తీసుకోవడానికి, గోదావరి నదిలో నీటి మట్టాన్ని నిరంతరం పై అధికారులకు నివేదించాలని సాగునీటి శాఖ, ఎంపీడీఓ, తహసీల్దార్, సిబ్బందికి సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో తగినంత ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుదలపై 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, వరద సమయంలో సకాలంలో చర్యలు తీసుకోవడానికి కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహసిల్దార్ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## యూరియా కోసం రైతన్నల బారులు!

**చెన్నారావుపేట, జూలై 4(జనం సాక్షి):** యూరియా కోసం రైతులు బారులు తీరారు. శుక్రవారం చెన్నారావుపేట సొసైటీ గోదాం వద్దకు లారీ యూరియా లోడ్ రావడంతో విషయం తెలుసుకున్న రైతులు గోదాం వద్దకు పెద్ద ఎత్తున చేరుకొని బారులు తీరి నిలబడ్డారు. దీంతో సొసైటీ ఫీల్డ్ ఆఫీసర్ ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల చొప్పున అందించాడు. దీంతో యూరియా అందని రైతులు నిరాశతో వెనుదిరిగి వెళ్ళిపోయారు. యూరియా కొరత లేకుండా అందరికీ సరిపడా తెప్పించి అందించాలని రైతులు కోరుతున్నారు.



## రోశయ్య సేవలు మరువలేనివి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :** మాజీ సీఎం రోశయ్య సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యకు దక్కుతుందని తెలిపారు. సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డీఓ రవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలి..

దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, ఆర్డీఓ రవి, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దొడ్డి కొంరయ్య పోరాటం అజరామరం



**పాలకుర్తి, జూలై 04(జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు. తొలి అమరుడు దొడ్డి కొంరయ్య పోరాటం అజరామమని సీపీఎం మండల కార్యదర్శి మాచెర్ల సారయ్య, జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో దొడ్డి కొంరయ్య 79వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడారు. పాత నల్లగొండ జిల్లాలోని దేవరుప్పల ప్రాంతాన్ని విస్నూరు దేశముఖ్ రాపాక రాంచంద్రారెడ్డి ఆగడాలను ఎదిరించిన గొప్ప వీరుడు కొంరయ్య అని అన్నారు. విస్నూరు రజాకారు గూండాల తూటాలకు దొడ్డి కొమురయ్య తొలి మరణం అన్నారు. ఆయన మరణమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఆజ్యం పోసిందన్నారు. ఆయన పోరాటం మరువలేనిద న్నారు. నేటి యువతరం కొంరయ్య స్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమ సత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, ఎడవెల్లి కుమార్, రాచర్ల రాజు, సమ్మయ్య, సారయ్య, నరేష్, శ్రీను ఉన్నారు.

## వనమహోత్సవం లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి

- **వాతావరణ సమతుల్యతను పెంచాలి**
- **విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**



**మంచిర్యాల ప్రతినిధి జూలై 4 (జనంసాక్షి) :** వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం నాడు మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యాన్ని కాపాడుతూ భావి తరాలకు సహజసిద్ధమైన వాయువును అందించేందుకు ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. జిల్లాలోని ఆయా శాఖలకు మొక్కలు నాటేందుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా భవన్ నిర్మాణ పనులను సందర్శించారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సదుపాయాలు వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట జూన్ 04 (జనం సాక్షి) :** అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగపర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి వంటశాల, తరగతి గదులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. కళాశాల విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఏకాగ్రతతో కష్టపడి చదివి సాధించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలపుణ్య క్షేత్రానికి ప్రత్యేక బస్సు

**నిర్మల్ టౌన్, జులై 04 (జనంసాక్షి) :** శ్రీశైలపుణ్యక్షేత్రానికి నిర్మల్ నుండి సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.ఈ బస్సు బుధవారం రాత్రి 8 గం,లకు నిర్మల్ బస్టాండ్ నుండి బయలు దేరి గురువారం ఉదయం 6 గం!! లకు శ్రీశైలం చేరుకుంటుందని, శ్రీశైలం నుండి సాయంత్రం 4 గం, లకు బయలుదేరి ఉ,2 గం,లకు నిర్మల్ చేరుకుంటుందని ఛార్జి ఒకరికి 2250/- ఉంటుందని ఈ సదావకాశాన్ని శైవ భక్తులు ఉపయోగించుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.

## కళాకారులను అభినందించిన తహసీల్దార్



**దస్తూరాబాద్, జులై 04 (జనంసాక్షి) :** మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం పక్కన గల గీతమందిరం ఆవరణలో ఎల్లమ్మ పాట షూటింగ్ ను ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల కళాకారులతో తేజ మ్యూజిక్ సిబ్బంది నిర్వహించారు. అటుగా వెళ్తున్న తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ వారితో మాట్లాడి వారి కళానృత్యాలను చూసి, వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, కళా బృందం వారు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**పర్వతగిరి జూలై 04: (జనం సాక్షి) :** శ్రీనగర్ గ్రామ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాయత్రి అత్తగారు సావిత్రి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న తెల్లవారుజామున వారి ఇంటికెల్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సావిత్రమ్మ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి ఓదార్చిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, వీరితోపాటు ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు రామారావు మాజీ సర్పంచ్ అప్పారావు మరియు యువజన కాంగ్రెస్ సభ్యులు పాల్గొనారు పాల్గొన్నారు.

## కోటపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

● 10 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన డిప్యూటీ తహసీల్దార్ నవీన్



**కోటపల్లి జూలై 4 (జనం సాక్షి) :** కోటపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్, తండ్రికి బదులుగా అటెండర్ గా పని చేస్తున్న అంజి అనే వ్యక్తి రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హైండెడ్ గా పట్టుకున్నాము. భీమారం చెందిన ఓ రైతు కోటపల్లి మండలంలో రాజారంలో గ్రామంలో 20 గుంటల భూమి ఉండగా 2 వ తేది న పాసు పుస్తకంలో సవరణలు చేసేందుకు అదేవిధంగా కొత్త పాసుబుక్కు కోసం డిప్యూటీ తాసిల్దారు 15000 లు లంచం డిమాండ్ చేయగా 3 తేది రోజు అతని దగ్గరికి పోయి సార్ నేను అంత ఇవ్వలేను అనుకున్నా సరే 10000 ఇవ్వండి అన్నాడు అవి కూడా ఇవ్వలేము స్థితిలో బాధితులు ఆదిలాబాద్ ఏసీబీ అధికారి మధును ఆశ్రయించారు. కెమికల్ టెస్టుల్లో నిర్ధారణ అయినట్టుగా తేలింది అతని ద్వారా డబ్బులు తీసుకుంటుండగా మేము రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వాళ్లను విచారించడం జరుగుతుంది వీళ్లను పూర్తి విచారణ జరిగినంక కోర్టులో ప్రవేశపెడతాం అదేవిధంగా గవర్నమెంట్ ఎంప్లాయిస్ న్యాయపరంగా చేయాల్సిన పని చేయకుండా వాళ్లకు డబ్బులు ఏమైనా డిమాండ్ చేస్తే అందరికీ 1064 కు ఫోన్ చేసి మీకు కావాల్సిన సహాయాన్ని మ నుండి పొందగలరని చెప్పారు.

## ఉచిత వైద్య శిబిరం



**లక్సెటీపేట్ జూలై 04 (జనం సాక్షి) :** పట్టణంలోని స్థానిక నీరజ హాస్పిటల్ లో మంచిర్యాల వసుధ హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం ఉచిత వద్ద శిబిరం నిర్వహించారు. 100 మంది పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి రూ. 30 వేల విలువగల మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు డా. ఎం. సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రజలే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్యపరీక్షలను నిర్వహించడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కిడ్నీ, గుండె సమస్యలను ఎప్పటి నిర్లక్ష్యం చేయకూడదన్నారు. రక్త ఓటు మధుమేహం నియంత్రణ ఉంచుకోవడానికి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వేణుగోపాలరావు కార్డియాలజిస్ట్, డా. వినోద్ కుమార్ జనరల్ ఫిజీషియన్, డా. రేవంత్ వర్మ జనరల్ సర్జన్, మేనేజ్మెంట్ భాస్కర్ రెడ్డి, ప్రశాంత్, రాజు పెద్ద మొత్తంలో ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన బీజేపీ నాయకులు



**ఏటూరునాగారం, జులై 04(జనంసాక్షి) :** నూతనంగా ఎన్నికైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ని బీజేపీ గిరిజనమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప ఆధ్వర్యం లో ఏటూరునాగారం బీజేపీ నాయకులు కలువడం జరిగింది. బీజేపీ నాయకులను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు సానుకూలంగా స్పందిస్తూ స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలిచే విదంగా ప్రయత్నం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత, బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్, జిల్లా కౌన్సల్ నెంబర్ గద్దల హరిబాబు, మాజీ మండల అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కర్నె సంపత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎల్కపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొల్లె శ్రీను, బూత్ కమిటి అధ్యక్షులు పాడిదల సురేందర్, గుగులోత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రికి గజమాలతో సత్కారం

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న జన్మదినం సందర్భంగా ఆయన జన్మ దిన వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్ లో జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్ ఆధ్వర్యంలో ఘజ మాల తో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో నాయకులు పాశం రాఘవేంద్ర, మేకల మల్లన్న, ముచ్చ రఘు, సింగరి అశోక్, పాశం రాఘవేంద్ర, ఎరా సుదీర్, మేదరి స్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

## డా.నీలిమ వేణుగోపాలకృష్ణ దంపతులకు ఘన సన్మానం



**నిర్మల్ బ్యూరో, జులై 04 (జనంసాక్షి) :** డాక్టర్స్ డే ని పురస్కరించుకొని వివిధ సంస్థలు వైద్యులను సన్మానించారు.వైద్య వృత్తి లో ఎంతో మంచి సేవలందించి .నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంవో గా ఉత్తమ వైద్యునిగా డా.వేణుగోపాలకృష్ణ పలు జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులు పురస్కారాలు పొందారు.డా.నీలిమ సహకారంతో ఎన్నో మెడికల్ క్యాంపులు ,అవగాహన,సదస్సులు,రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రజలు మంచి గుర్తింపు పొందారు...ఈ కార్యక్రమంలో వివేక్ కృష్ణ ,ఉదయచంద్ర ,తో పాటు సొసైటీ అధ్యక్షులు ఆన్సర్ పాషా, సభ్యులు, శోభారాణి,ఐఎంఎ అధ్యక్షులు డా.మురళీధర్,సభ్యులు డా.రామకృష్ణ, డా.కృష్ణంరాజు,డా.సంతోష్,డా. సుచిన్, డా.వరుణ్, డా.సుజనిత,డా.చంద్రిక,డా.స్రవంతి, ప్రభాకర్, దేవరావ్, అనిల్, రాజేశ్వర్, ఇతర,వైద్య సిబ్బంది,కళాకారులు పాల్గొన్నారు.

## జోగు రామన్నకు జన్మదిన శుభాకాంక్షలు

**జైనథ్, జూలై 4 (జనం సాక్షి) :** జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రివర్యులు ఆదిలాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న గారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే శాసనసభ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తాదని కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ప్రజలు ఎవరు నమ్మతలేరని నమ్మించి మోసం చేసిన పార్టీలనీ వచ్చే ఎన్నికలలో జోగు రామన్న ఎమ్మెల్యే కావడం కాయం మని లక్ష్మీపూర్ బిఆర్ఎస్ పార్టీయువ నాయకుడు దాసరి ప్రభాకర్ తెలియజేశారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడప తిరుపతి అల్లూరి కల్చర్ రెడ్డి లోక భీమ రెడ్డి పరాతి వసంతరావు భగత్ గౌతమ్ తల్లెల గణేష్ తుడం గంగన్న గోడం గంగారం లక్ష్మీపూర్ మాజీ ఉపసర్పంచ్ గాజంగుల స్వామి ఎడావు అశోక్ పార్టీ సీనియర్ నాయకులు భగత్ భీమ్రావు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు లలో పాల్గొన్నారు



జనంసాక్షి



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ స్వప్నిత

- కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు
- బాలికల వసతి గృహం పరిసరాలను, ఆహారాన్ని పరిశీలించిన వైద్యురాలు





**మంగపేట జూలై04 (జనంసాక్షి):** మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ తుమ్మ స్వప్నిత తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు ఆదేశాల మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థినీలకు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ముందుగా బాలికల వసతి గృహం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థునీలకు అందించే ఆహారాన్ని పరిశీలించి విద్యార్థినిలతో పాటు కలిసి భోజనం చేశారు. అనంతరం వసతి గృహంలో జ్వర లక్షణాలు కలిగిన విద్యార్థినిలకు రక్త పరీక్షలు నిర్వహించగా ఒక్కరికి మాత్రమే సాధారణ జ్వరం రావడంతో ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. అనంతరం డాక్టర్ స్వప్నిత విద్యార్థులతో మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆహారం తీసుకునే ముందు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటించాలని వారు విద్యార్థినిలకు సూచించారు. అలాగే బాలికల వసతి గృహం నిర్వాహకులు విద్యార్థులకు ప్రతిరోజూ కాల్చి చల్లార్చిన నీటిని అందించాలని పౌష్టికా హారాన్ని వేడివేడిగా వండి పెట్టాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు జ్వర లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకురావాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారిని స్వప్నిత, హెల్త్ సూపర్వైజర్ ఇంద్రావతి, ఏఎన్ఎం నాగ శిరీష, పాల్గొన్నారు.

# చరవానులు దొంగలించిన బాలుడిని పట్టుకున్న పోలీసులు

**సారంగాపూర్,జూలై4(జనంసాక్షి):** సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఒక మైనర్ బాలుడు సెల్ ఫోన్లు చోరీ చేసి, వాటిలోని ఫోన్‌పే యాప్‌ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై నిర్మల్ రూరల్ సీఐ మున్నూరు కృష్ణ మీడియాకు వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన దండు రవికిరణ్ మరియు నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేటకు చెందిన రవికుమార్ నిర్వహిస్తున్న కిరాణా దుకాణాల్లోకి ఓ మైనర్ బాలుడు ఒక వారం క్రితం వెళ్లి సరుకులు కొనుగోలు చేస్తున్నట్టు నటించి, వారి సెల్‌ఫోన్‌లను అపహరించాడు. అనంతరం, దుకాణదారుల ఫోన్లలో ఉన్న ఫోన్‌పే యాప్‌లను ఉపయోగించి, దండు రవికిరణ్ ఖాతా నుంచి రూ. 20,000 రవికుమార్ ఖాతా నుంచి రూ. 13,000 మొత్తాన్ని ఇతర ఖాతాలకు బదిలీ చేసి నగదు తీసుకున్నాడు. బాధితులు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి విచారణ చేపట్టారు. మైనర్ బాలుడు తన ఫోటోలు తీసుకుంటూ బాధితుల గూగుల్ ఫోటోస్ ఖాతాల్లోకి ఫోటోలు అప్‌లోడ్ కావడం వల్ల, బాధితులు వెంటనే పోలీసులకు



సమాచారం అందించారు. దీనితో పోలీసులు శుక్రవారం ఉదయం సారంగాపూర్ పరిధిలో బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలుడి వద్ద నుండి రికవరీ చేసిన వస్తువులు రూపాయలు 38,000 నగదు వివో 5%+% మొబైల్ ఫోన్ స్వాధీన పరుచుకున్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీస్ బృందంలో ఇన్స్పెక్టర్ ఎం. కృష్ణ, సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఆకాష్, వినోద్, ప్రణీత్‌లను జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్ మరియు ఏఎస్పీ రాజేష్ మీనన్ ఐపీఎస్ ప్రశంసించారు.

## నీరు నిలువకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఖానాపూర్ మున్సిపల్‌లో స్పెషల్ డ్రైవ్
- మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్



**ఖానాపూర్ రూరల్ 4 జులై (జనంసాక్షి):** ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం స్పెషల్ డ్రైనేజీ పూడిక తీసే పనులను చేపట్టడం జరిగిందని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడడంతో రహదారి వెంబడి ఉన్నటువంటి డ్రైనేజీలో వర్షానికి మట్టి చెత్తాచెదారం అంత డ్రైనేజీలో పేరుకుపోవడంతో రహదారిపై మురికి నీరు వస్తున్నందున ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జెసిబి సహాయంతో వాటిని తొలగించడం జరిగిందన్నారు. రహదారి వెంబడి ఉన్నటువంటి దుకాణ యజమానులు చెత్తను నేరుగా డ్రైనేజీలో వేయకుండా మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు అలాగే మున్సిపల్ వార్డులోని గృహ యజమానులు ప్రతిరోజు మీ కాలనీకి వచ్చే చెత్త బండిలో మాత్రమే తడి చెత్త పొడి చెత్తను వేయాలని వారికి సూచించారు వారానికి రెండుసార్లు డ్రైడేగా భావించి ఇంటిలో నీరు నిలువ ఉండకుండా చూసుకుంటే వ్యాధులు ప్రభలకుండా ఉంటుందని ఆయన అన్నారు .వార్డ్ ల వారీగా దోమల పిచికారీ,ఫాగింగ్ మిషన్‌తో దోమలు రాకుండా పనులు చెప్పటుతున్నామని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్ ,ఇన్వాల్వ్మెంట్ ఇంజనీర్ చైతన్, శానిటైజర్ సూపర్వైజర్ మానాల శంకర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుదాం



**నెరడిగొండ జూలై4(జనంసాక్షి):** ప్రతి మొక్కపై ఆ వ్యక్తి పేరు పెట్టడం వలన వ్యక్తి బాధ్యత పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని పీఏసీ ఎస్ సంఘం ఆడిటర్ జలల్ అన్నారు."ఎక్ పేడ్ మాకే నామ్ పే"అను మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండలంలోని పీఏసీ ఎస్ ఆవరణలో వ్యవసాయ సహకార సంఘం ఆడిటర్ జలల్ సార్ మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి ఏఈఓ శ్యామ్ సంఘ అధ్యక్షులు సబ్లె కిషోర్ డైరెక్టర్‌లు సీఈఓ బారే నాగభూషణం సిబ్బంది గంగన్న రాజేందర్ సంతోష్ గఫార్ తులసిరాంతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం మన బాధ్యత అని ప్రతిఒక్కరు భావిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని"మాకే నామ్‌పే ఎక్ పేడ్,ఒక మొక్కను నాటి వాటిని పెంచి సంరక్షించే బాధ్యత తీసుకుంటామన్నారు.

## గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మంగపేట జూలై04 (జనంసాక్షి):** గోదావరి నదిలో వరద నీరు చేరడంతో నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుందని గోదావరి పరివాహ ప్రాంత ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. శుక్రవారం మండలంలోని మంగపేట పొదుమూరు కరకట్టను, వరద తీరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వరద కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సకాలంలో నివాస గ్రామాలను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నమైతే వెంటనే తగిన చర్యలు తీసుకోవడానికి గోదావరి నదిలో నీటిమట్టన్ని నిరంతరం జిల్లాస్థాయి అధికారులకు నివేదించాలని ప్రమాదకర ప్రాం తాల్లో తగినంత ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని నీటిపారుదలశాఖ, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో, అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బానోత్ ,ఇరిగేషన్ ఈఈ జగదీశ్వర్‌లు పాల్గొన్నారు.

## ఖర్గే సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు



**పరకాల, జులై 4 (జనంసాక్షి):** పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు చలో ఎల్బీ స్టేడియం హైదరాబాద్ మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ రాజేశ్వరరావు,సమన్వయ కమిటీ సభ్యులు ఒంటెరురామ్మూర్తి ,ఎండి రంజాన్ అలీ, మడికొండ సంపత్, రాఘవరెడ్డి, వెంకటస్వామి, బుర్ర రాజుమొగిలి, నల్లెల అనిల్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, వంటేరు శ్రావన్ కుమార్, మంద నాగరాజు, బొమ్మకంటి చంద్రమౌళి, లక్కం శంకర్, బొచ్చు బాబు, గొట్టి రమేష్, జితేందర్,. యాకుబ్ పాషా, కిషోర్, రవి, శ్రీను, రవి కుమార్ పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులు



**వరంగల్ ప్రతినిధి, జూలై 4(జనంసాక్షి):** స్వర్గీయ దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలనుకొని యాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, డిబిసిడిఓ పుష్పాలత, అధికారులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కూలిన పెద్ద మర్రి చెట్టు

- తొలగించిన పోలీసులు



**పాలకుర్తి,జూలై04(జనంసాక్షి):** గాలి బీభత్సానికి పెద్ద మర్రి చెట్టు నేలకొరిగి రోడ్డుపై అడ్డంగా పడగా, శుక్రవారం పాలకుర్తి, నాంచారిమడూరి రూట్లో నాలుగు గంటల పాటు వాహనాల రాక పోకలు స్తంభించి పోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతోనే ఎస్సై లింగారెడ్డి నేతృత్వంలో ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి రెండు ఎక్స్కవేటర్లను తెప్పించి రోడ్డుకు అడ్డంపడిన మర్రి చెట్టును తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో వాహనాలు, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించారు. ఈ సందర్భంగా వెనువెంటనే ట్రాఫిక్ ను క్లియర్ చేసిన ఎస్సై లింగారెడ్డి తో పాటు పోలీస్ సిబ్బందిని పలువురు ప్రయాణికులు అభినందించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సోంరెడ్డి, రాజ్ కుమార్, ఉన్నారు.

# అండర్ 8లో సత్తా చాటిన అక్షయ



బెల్లంపల్లి, జూలై 4, (జనంసాక్షి): తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 సికింద్రాబాద్‌లో జరిగిన అండర్ 8 లాంగ్ జంప్ విభాగంలో బెల్లంపల్లి లోటస్ పాఠశాలకు చెందిన అడిచర్ల అక్షయ సత్తా చాటింది. అథ్లెటిక్స్ లాంగ్ జంప్ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా 5 స్థానంలో నిలిచింది. జిల్లా వ్యాప్తంగా మొదటి స్థానంలో పథకం సాదించింది. సత్తా చాటి పథకం సాధించిన అక్షయను పాఠశాల ప్రిన్సిపాల్ దంపతులు శేషు కుమార్, కల్పన అభినందించారు.

## పిచ్చి మొక్కలు తొలగించిన సహకార సంఘం చైర్మన్



బెల్లంపల్లి, జూలై 4, (జనంసాక్షి): బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ బస్టాప్ వద్ద పిచ్చి మొక్కలు పెరిగి తరచూ వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకు అడ్డంగా మొక్కలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరిగి వాహనదారులకు తీవ్ర గాయాలు అయిన సం దర్భాలు ఉన్నాయి. సమస్య తీవ్రత తెలుసుకున్న సహకార సంఘం చైర్మన్ మేకల మల్లేష్ తన స్వంత ఖర్చులతో జేసీబీ ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువై పుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగింప జేశారు. వర్షాకాలంలో వాహనదా రులు ఏక్రాగ్రతతో వాహనాలను నడిపి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. రోడ్డుకు పిచ్చి మొక్కలను తొలగి ంపజేసిన సహకార సంఘం చైర్మన్‌ను పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ మీటింగ్‌కు తరలిన నాయకులు




బెల్లంపల్లి, జూలై 4, (జనంసాక్షి): హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశానికి బెల్లంపల్లి పట్టణం నుంచి భారీగా తరలి వెళ్లారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనంకు టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి ఆధ్వర్యంలో సమావేశానికి బయలు దేరారు. సమావేశానికి వెళ్లిన వారిలో మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, సీనియర్ నాయకులు దావ రమేష్, ఓబీసీ కో చైర్మెన్ బండి లక్ష్మణ్, ఏడవ వార్డ్ ప్రెసిడెంట్ జమిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఈశ్వర్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ పోచంపల్లి హరీష్, మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బామనల్లపల్లి భరత్, బెల్లంపల్లి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బామండ్ల రాకేష్, వైస్ ప్రెసిడెంట్ ముత్తే నవీన్, మారపాక వంశీ, శివ యువజన నాయకులు తరలివెళ్లారు.

## నేడు నస్పూర్‌లో ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం




నస్పూర్ జూలై 4, (జనంసాక్షి): తెలంగాణ హౌసింగ్ బోర్డ్ ఆధ్వర్యంలో నస్పూర్‌లోని ఓపెన్ ప్లాట్లని నేడు బహిరంగ వేలం వేస్తున్నట్లు హౌసింగ్ బోర్డ్ కార్యనిర్వాహక ఇంజనీర్ అంకం రావు శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు జేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు .ఆయన మాట్లాడుతూ బోర్డు నిర్ణయించిన ధరావ తుతో ఓపెన్ ప్లాట్లను అమ్మకం జరుగుతుందని, నస్పూర్ గేటు వద్ద గల సుమంగళి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11:30గంటలకు వేలం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు నిర్ణీత సమయంలో రెండు లక్షల డిడిని తీసుకు రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7396262782, 9381062746 నంబర్లను సంప్రదించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ అజయ్ ప్రసాద్, ఏఈ పృధ్వి పాల్గొన్నారు.

# సమ్మెతోనే హక్కుల రక్షణ

- సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు


బెల్లంపల్లి, జూలై 4, (జనంసాక్షి): సమ్మెతోనే కార్మిక హక్కులకు రక్షణ అని, ఈనెల 9న జరిగే సమ్మెలో అన్ని వర్గాలు పాల్గొని కార్మిక హక్కులను పరిరక్షించుకుందామని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం కేకే ఓసీపై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలకు తోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు. ఇవి పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించబడి నదన్నారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపి వేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం 26 వేలు చెల్లించాలని తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదితర 17 డిమాండ్ల తో జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. ఈసమ్మెలో అన్ని విభాగాల కార్మికులు భాగస్వామ్యం కావాలని కోరారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, పరిశ్రమలను పరిరక్షిస్తామని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారు. ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే, ఇన్సూరెన్స్, పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా తన మిత్రులైన అంబానీ, ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు.



ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో 80% శాతం ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు. నాలుగు లేబర్ కోడుల రద్దు, దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ, ఉద్యోగ భద్రత, వేతనాల పెరుగుదల, ఉపాధి, దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ జాఫర్, హెచ్‌ఎంఎస్ పిట్ కార్యదర్శి మౌనిక, టీఎస్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మణి రామ్ సింగ్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, సెంట్రల్ సెక్రటరీ దేవి సత్యం,టీజీబీకేఎస్ టీజీబీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి. టీఎస్టీయూసీ నాయకులు అఫ్జర్ ఖాన్, మేకల రాజన్న పాల్గొన్నారు.

# ఒక కోటి యాభై లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు

జనగామ ప్రతినిధి, జులై 04(జనంసాక్షి): శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట సుందరీ కరణ పనులను రూ. 1.50 కోట్లతో చేపట్టమన్నారు. బతుకమ్మ కుంట (ధర్మోనికుంట) చుట్టూ పాదచారులకు పాత్ వే నిర్మాణంతోపాటు సేదతీరేందుకు బెంచీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునే పరికరాలు, బతుకమ్మ కుంట చుట్టు (గ్రిల్స్ ,గార్డెన్ లైటింగ్, బతుకమ్మ కుంట కట్టపై హైమాస్ లైటింగ్ ఏర్పాటు పనులు పురో



గతిలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం బతుకమ్మ కుంటలో బురద మట్టి పేరుకు పోవడం వలన దుర్గంధం రావడంతో రూ. 10 లక్షలతో మొత్తం మట్టిని పూడికతీత పనులు చేపట్టి తొలగించడం జరిగిందన్నారు. జనగామ బస్టాండ్ చౌరస్తాలో హనుమ కొండ రోడ్డులోని డివైడర్‌లో సూర్య నమస్కారాల 12 ఆకృతులతో శిల్పాలు బతుకమ్మ కుంట వద్ద సూర్యాపేట రోడ్డు కూడలిలో సీతాకోకచిలుక న మూనా శిల్పాలతో ఆర్అండ్‌బి చౌరస్తా వద్ద 12 అడుగుల ఎత్తుతో నమస్కారముద్ర జనగామ జిల్లా లోని హైదరాబాదు బైపాస్ రోడ్డులో జిల్లా సుప్రసి ద్ధులు వీరనారి శ్రీమతి చాకలి ఐలమ్మ, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు శ్రీ దొడ్డి కొమరయ్య స్మారక చిహ్నాల ఏర్పాటుతో పాటు వాటర్ ఫౌండేషన్ ఏర్పాటు ప నులు కూడా పురోగతిలో ఉన్నాయన్నారు హనుమ కొండ బైపాస్ రోడ్‌లో పట్టణానికి ఆకర్షనీయ మైన ప్రవేశ ద్వారము (ఆర్చ్) ఏర్పాటు పనులు జరుగు తున్నాయన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిది ద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

## ఓ. హెచ్ .ఆర్ వద్ద కొనసాగుతున్న మరమ్మతు పనులు

- 3 రోజులుగా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో మంచినీటి ఇక్కట్లు



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జులై 4 (జనంసాక్షి) : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో ప్రజలు మంచినీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజులుగా మంచినీరు సరఫరా కావడం లేదు. పట్టణంలోని బాలాజీ నగర్ లో గల ఎల్లాగౌడ్ తోటలో గల మంచి నీటి ఓవర్ హెడ్ రిజర్వాయర్ వద్దగల వాల్ చెడిపోయింది. దీంతో మున్సిపల్ అధికారులు మరమ్మతులు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ వాల్ 6 ఫీట్ల పైబడి లోతులో ఉండడంవల్ల మరమతు పనులకు ఆటంకంగా మారి ముందుకు వెళ్లలేకపోతున్నట్లు పేర్కొంటున్నారు. ఈ రిజర్వాయర్ ద్వారా 14 లక్షల లీటర్ల మంచినీరు సరఫరా అవుతుంది. పట్టణంలోని బాలాజీ నగర్, ద్వారక నగర్, మెయిన్ మార్కెట్, కౌసర్ నగర్, శ్రీకృష్ణ కాలనీ, నవేగం బస్తి కాలనీలకు మంచినీరు సరఫరా జరుగుతుంది. కానీ మూడు రోజులు గడిచినప్పటికీ .. అధికారులు శ్రద్ధ పెట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించడం లేదని పట్టణవాసులు ఆందోళన చెబుతున్నారు. శుక్రవారం జెసిబితో తవ్వకాలు చేపట్టి, మంచి నీటిని తోడెందుకు మోటార్ పంపు ఉపయోగించారు. ఇక్కడ నీరు ఎక్కువగా ఉబికి రావడంతో, అలాగే వర్షాలు కురుస్తుండడంతో పనులకు ఆటంకాలు కలుగుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు. ఈ విషయమై మున్సిపల్ రెడ్డి రమాదేవిని సంప్రదించగా వాల్ బిగించి ,2 రోజుల్లో మంచి నీటి సరఫరాను పునరుద్దరిస్తామని.. తెలిపారు.

## సిపిఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయండి




గణపురం,జులై 04 (జనంసాక్షి): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గణపురం మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను(గోడ పత్రికలు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుసోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్ లు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13 14వ తేదీన రేగొండ ఎస్ఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెంఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్‌రావు ముఖ్యఅతిథిలుగా హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగు తుందని అన్నారు. సిపిఐ 5వ జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బెల్లం భాస్కర్, మండల సహాయ కార్యదర్శులు ఇంజన్ పెల్లి శంకర్,దొగ్గేలా సుధాకర్, గనగళ్ల జోగేశ్వరరావు, నేరెళ్ల జోసెఫ్, ఎండి అజ్మద్,సంతోష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఏరులై పారుతున్నమద్యం,బెల్టుషాపులతో ఆగమవుతున్న కుటుంబాలు

- బలైపోతున్న బడుగు, బలహీన వర్గాల జీవులు
- బాధిత కుటుంబాలు తమ కుటుంబాలను కాపాడుకోవడం కోసం పోరు బాట పట్టాలి
- ప్రజలకు సీపీఎం పిలుపు




**మంచిర్యాల ప్రతినిధి జూలై 4 (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లాలో మంచి నీళ్లకు కరువు ఉందోమో కాని వాడ వాడ ల మద్యం మత్తుకు కరువు లేదని ,జిల్లాలో మద్యం,గుడుంబా,గంజాయి మత్తుకు వయస్సుతో సంబందం లేకుండా బానిసలైపోయి ఆత్మహత్యలు,హత్యలకు,అనారోగ్యాల భారిన పడి కొందరు,ప్రమాదాలకు గుర్రై మరికొంత మంది చనిపోవడం జరుగుతుందని, ఈ మత్తు తలకెక్కి రక్త సంబంధీకులే తమ కుటుంబ సభ్యులను చంపుకోవడం జరుగుతోందని సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లాకేంద్రంలో సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం నాయకులు మాట్లాడుతూ...3/7/2025 ఒక్క రోజే జిల్లాలో రెండు సంఘటనలు జరిగి ఇద్దరు చనిపోవడం జరిగిందని, జిల్లా కేంద్రంలో 19 సం. రాల యువకుడు ఆత్మ హత్య చేసుకోవడం, కన్నేపల్లి మండలంలో మద్యం మత్తులో భార్యను కౄరంగా నరికి చంపిన ఘటనలు చూస్తుంటే జిల్లాలో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఉన్నదో అర్దం అవుతున్నదని అన్నారు .గతంలో నేన్నేల మండలంలో మద్యానికి బానిసైన తల్లి దండ్రులను త్రాగడం మనుకోవలని చెప్పినందుకు 21 సం. రాల కొడుకుపై కక్ష్య పెంచుకున్న తల్లిదండ్రులే తమ కొడుకును చంపుకోడం జరిగింది. కాసిపెట మండలం సోమగుడెం గ్రామంలో ఇద్దరు యువకులు చనిపోవడం జరిగింది.మద్యం,గుడుంబా,గంజాయికి బానిసలైన కుటుంబాల్లో మరియు పట్టణాలు,గ్రామాల్లో నిత్యం గొడవలు,కొట్లాటలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాల్లో యువత బలి అవుతున్నారని పేర్కొన్నారు. పట్టణాల నుంచి గ్రామ స్థాయి వరకు మధ్యం,గుడుంబా, గంజాయి విషం చిమ్ముతు అనేకమంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటు, కుటుంబాలు రోడ్డుపాలవుతున్న వాటిని అరికట్టే నాథుడే లేకు ండా పోయారు.జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రజలు ఎంత మత్తులో తుళ్లుతూ ముని గిపోతే అంతలాభమన్నట్లుగా చూస్తున్నారు.ప్రభుత్వాలు,పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వీళ్ళందరి పుణ్యమ ంటు ప్రజలు బలైపోతున్నారు.తమ కుటుంబాలను కాపాడుకోవడం కోసం జిల్లాలో మద్యం బాధిత కుటుంబాలు ఉద్యమ బాట పట్టాలని ప్రజలకు సీపీ ఎం పిలుపునిస్తున్నది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోమశా ప్రకాష్,దూలం శ్రీనివాస్,దుంపల రంజిత్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు నాయకులు డూర్కే మోహన్ పాల్గొన్నారు.

## రైతులు వేసే విత్తనాలను పరిశీలిస్తున్న ఏవో వేణు



**గంగారం జులై 4 (జనంసాక్షి):** గంగారం మండలంలో గత సంవత్సరం పంట విస్తీర్ణం ప్రకారం ఈ సంవత్సరం 18,000 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారని ఏవో వేణు యాదవ్ తెలిపారు.పత్తి పంట ఈ సంవత్సరం గంగారం లో సాగు చేయడం లేదు.రైతులు పూర్తిగా మొక్కజొన్న హైబ్రిడ్ వెరైటీస్ సాగుచేస్తున్నారు.నకిలీ విత్తనాల కదలికలను సకాలంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో పర్యవేక్షించడం నాణ్యమైన విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించడం.ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తన ఉత్పత్తి యొక్క ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించడానికి మన తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రతి గ్రామంలో నాణ్య మైన విత్తన కార్యక్రమాన్ని ప్రారంభించింది.రైతులు నానో యూరియా సిఫార్సు చేసిన మోతాదు ఎరువుల వాడకం ద్వారా నేల ఆరోగ్య నిర్వహణ పద్ధతుల కూడా అనుసరిస్తున్నారు.

### జిల్లా కేంద్రంలో

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటీ రోషయ్య జయంతి వేడుకలు



**ములుగు ప్రతినిధి,జులై 04(జనంసాక్షి):** శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, ఆర్థికశాఖ మాత్యులు కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకుసేవ చేసిన రోశ య్య జీవితం అందరికీ స్పూర్తిదాయకంగా నిలుస్తు ందని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ సదానందం, ఎస్బీ ఇన్స్పెక్టర్ శంకర్, డిపిఓ సూపరింటెండె ంట్ శ్రీనివాస్, ఆర్ఐలు స్వామి, సంతోష్సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఇంకుడు

## గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి

- జిల్లా పంచాయతీ అధికారి స్వరూప రాణి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 04 (జనంసాక్షి):** భూగర్భ జల అభివృద్ధికై ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపరాణి అన్నారు. జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని తాటికొండ గ్రామంలో తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మా ణం పనులను డిపిఓ స్వరూపారాణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ భూగ ర్భజలాల అభివృద్ధికై గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రైతువేదిక వద్ద 1, పిహెచ్ సి దగ్గర 2, అంగన్వాడీ సెంటర్ లలో 2 ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టార ని, ఇంకా ప్రభుత్వ కార్యాలయాల వద్ద, మురికి నీరు ఆగినచోట ఇంకుడు గుంతలు ఏర్పాటుచేయడం జరు గుతుందని తెలిపారు.ఎంపీఓ నర్సింగరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ,ఏఈఓ శ్రావణి,అంగన్వాడి టీచర్ నారబోయిన పద్మ, గ్రామ కారొబర్ ఎండ్ సలీం, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తగూడలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి

- చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యాదవులు
- ఆయన ఆశయాలను సాధిస్తాం...తెలంగాణ ఉద్యమ నాయకులు



**కొత్తగూడ,జూలై 4(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ రైతంగసాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి ఘనంగా కొత్తగూడ మండల కేంద్రం లో నిర్వహించిన మండల గొల్ల కురుమ నాయకులు.కొమురయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మండల యాదవ సంఘం అధ్యక్షుడు మనుబోతుల లింగన్న యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించాడు. అతను 1946-48 మధ్యకాలంలో నిజాం పాలనకు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అతను తొలి అమరుడిగా నిలవడం జరిగిందని అతని మరణం తెలంగాణ సాయుధ పోరాటానికి ఒక ప్రేరణగా నిలిచింది.అతని ఆశయసాధన కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేణు యాదవ్,తుపాకుల పరుశురాం. గజ్జి కొమురెల్లి. లెంకలపల్లి శ్రీను, చెవ్వ కొమురయ్య, బండి మల్లేష్, చిలకల అశోక్,బొల్లు రవి, గద్ద అశోక్, బొల్లు శ్రీను తెలంగాణ ఉద్యమ నాయకుడు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున కార్గే

## సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**మహదేవపూర్జూలై 4 (జనంసాక్షి):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జరగనున్న సభకు మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా బస్సులో తరలి వెళ్లారు. ఈ సభకు ముఖ్యఅతిథిగాఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే హాజరవుతారని. ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వములో జరగనున్న ందున మహదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ మాజీ సింగల్ వీండో చైర్మన్ వామన్ రావు. యూత్ అధ్యక్షులు కట్కకం అశోక్. మాజీ సర్పంచ్ విలాస్ రావు. మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్. సీనియర్ నాయకులు కోట సమ్మయ్య. మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేష్. నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

### కస్తూరిబా బాలికల

## పాఠశాలలో ఆరోగ్య పరిశుభ్రత పై అవగాహన సదస్సు




**నూగూర్ వెంకటాపురం,జులై 4(జనంసాక్షి):** వెంకటాపురం కస్తూర్బా బాలికల స్కూల్ లో ఉన్న ఆడ పిల్లలకు పరిశుభ్రత,ఆరోగ్యం పట్ల జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డాక్టర్ జ్యోతి హాజరై మాట్లాడుతూ ఆడపిల్లలు నెలసరిలో తగు జాగ్రత్తలు తీసుకో వాలని పరిశుభ్రంగా ఉండాలని,మంచి ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు హాస్టల్లో ఉన్నప్పుడు పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని మీ చుట్టూ ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు.పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి అనారోగ్యాలు రావనిఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు. ఆడపిల్లలు 21 . సంవత్సరాలు దాటాకే పెళ్లి చేసుకోవాలని,21 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేసుకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.మంచిగా చదువుకుని ఉద్యోగంచేసి మీ కుటుంబానికి ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వెంకటా పురం కోఆర్డినేటర్ హనుమంతు,వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్, యనిమేటర్స్ భాస్కర్,ప్రశాంత్, నరేష్,ఉష ,పద్మ ఇందిరా పాల్గొన్నారు.

### వైద్య ప్రదాత

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**బచ్చన్నపేట,జూలై 4(జనంసాక్షి):** జనగామ నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఎవరికైనా ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానంటూ నీలిమ హాస్పిటల్లో నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న వైద్య ప్రజాతగా పిలు వబడే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలుకు గాయమై తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో హరి ప్రసాద్.ఇ మ్మడి జితేందర్ రెడ్డి.యాదండ్ల భాస్కర్. ఇమ్మడి యాకంరెడ్డి,బందెల చంద్రమౌళి. బాపి రాజు వినోద్. కంతి భాస్కర్.ప్రశాంత్,ఆగం రెడ్డి,పూర్మ రమేష్,ఆరే రవి,ఇమ్మడి మధుసూదన్.బందెల రాజు,చల్ల అనిల్,బైరగోని సంతోష్ కుమార్,గాలి బాలరాజు ఉన్నారు.

# మీసేవ ఆధార్ సెంటర్ల తనిఖీ



**ఆదిలాబాద్ ప్రతినిది,జూలై 4 (జనంసాక్షి):**జిల్లాలోని మారు మూల మండలమైన గాదిగూడ లోని మీసేవ సెంటర్ నార్నూర్ లో ఉన్న ఆధార్ సెంటర్ లను శుక్రవారం కలెక్టరేట్ ఈ.డి.ఎం రవి బండి,టెక్నికల్ మేనేజర్ విలాస్ వర్మ మీసేవ కేంద్రాల్లో ఆకస్మికంగా పర్యటించి సెంటర్లనుతనిఖీ చేస్తూ పలు సూచనలు చేశారు.సిటిజన్స్ కు సరైన సర్వీస్ ఇవ్వాలని ఎటువంటి అధిక రుసుమ తీసుకోకుండా మంచి సర్వీస్ అందియాలన్నారు.ఇటీవల ఇ.ఎస్.డి విడుదల చేసిన కొత్త మీసేవ రూల్స్ ప్రకారం సెంటర్ టైమింగ్,పెనాల్టీ రూల్స్ ,రిజిస్టర్ మరియు మీసేవ స్టేషనరీ రికార్డ్స్ వివారాలు తప్పని సరి సెంటర్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు.

# గురిజాల రైతు వేదికలో చోరీ



**బెల్లంపల్లి, జూలై 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం గురిజాల రైతు వేదిక లో గురువారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని దొంగలు గురువారం రాత్రి రైతు వేదికలో చొరబడి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్, సౌండ్ బాక్స్‌లు ఎత్తుకు పోయారు. శుక్రవారం ఉదయం ఏఈఓ కాసిపేట శ్రీని వాస్ రైతు వేదిక వద్దకు వచ్చి చూసే సరికి రైతు వేదిక తాళం పగలగొట్టి తలుపు తెరిచి ఉండటంతో లోనికి వెళ్లి చూడగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్, సౌండ్ బా క్స్‌లు మాయం కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వీడియో కాన్ఫ రెన్స్ యూనిట్, సౌండ్ బాక్స్‌ల విలువ 3 లక్షల వరకు ఉంటు ందని వివరిం చారు. రైతు వేదికలో చోరీ జరిగిన విషయం తెలుసుకున్న బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్, తాళ్ల గురిజాల ఎస్సై రమేష్ సంఘటన స్థలాన్ని సందర్శి ంచి దర్యాప్తు చేపట్టారు. వెంట జిల్లా వ్యవసాయ అధికారిణి కల్పన, డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజా నరేందర్, మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, ఏఈఓ కాసిపేట శ్రీనివాస్ ఉన్నారు.

# పత్తిలో అంతర పంటలు వేసుకోవాలి

- బిమిని ఏడీఏ సురేఖ



**బెల్లంపల్లి, జూలై 4, (జనంసాక్షి):** రైతులు పత్తిలో అంతర పంటలు వేసుకో వాలని బిమిని ఏడీఏ సురేఖ సూచించారు. శుక్రవారం ఆమె బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని పత్తి పంటలను పరిశీంచారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పత్తిలో అంతర పంటగా కంది వేసుకోవాలని సూచించారు. పప్పు దినుసులు, ఆయిల్ ఫాం వంటి పంటల సాగుకు ముందుకు రావాలన్నారు. ఆయిల్ ఫాం పంట సాగు వల్ల కలిగే లాభాలను వివరించారు. అనంతరం నెన్నెల రైతు వేదికలో రైతులకు జాతీ య ఆహార భద్రత పథకంలో భాగంగా కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఆమె వెంట నెన్నెల వ్యవసాయ అధికారిణి సృజన, బిమిని వ్యవసాయ అధి కారిణి యామిని, ఏఈఓ రాంచందర్ ఉన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం





**బెల్లంపల్లి, జూలై 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. తె లంగాణ ప్రభుత్వం ప్రవేశ పెటి ్టన వంద రోజుల ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా మున్సిపల్, మెడికల్ శాఖ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, స్వయం సహాయక సం ఘాల మహిళలకు బ్రెస్ట్ కాన్సర్, సాధారణ జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహి ంచారు. ఎన్జిఓ సంస్థ సహకారంతో కంటి పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుచరిత, సహన, సౌజన్య, శిరీష, రామ కృష్ణ, కార్యాలయం సిబ్బంది మేనేజర్ మజార్, డీఈ సాయి కిరణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, మెప్మా సిబ్బంది టీఎంసీ దుర్గయ్య, సీఈఓలు కిషోర్, రుక్సానా, ఆర్పీలు ఏఎన్ఎంలు రూబీయా, విమల, మెడికల్ సిబ్బంది సంతోష్, రుక్మిణి, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ఏరియాలో భూ వివాదాలలో

# ఆదివాసీ రైతులపైన కేసులు నమోదు చేయకండి

- ఎస్సై కొప్పుల తిరుపతి రావు కు డీజిపి సర్క్యులర్ తో పాటు వినతిపత్రం అందించిన...
- ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..
- కోనేరు రంగారావు సిఫారసులను అమలు చేయాలి...



**నూగూర్ వెంకటాపురం జూలై 4(జనంసాక్షి):** షెడ్యూల్ ఏరియాలోని భూ వి వాదాల్లో ఆదివాసీల పైన పోలీస్ కేసులు పెట్టొద్దని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు ను తన కార్యాలయంలో కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కోనేరు రంగారావు సిఫారసుల ప్రకారం డీజిపి కార్యాలయం విడుదల చేసిన కాపీ కూడా మెమోరాండం కు జత చేయడం జరిగిందని నర్సింహా మూర్తి అన్నారు. షెడ్యూల్ ఏరియాలో 1/70, పేసా వంటి రాజ్యాంగ బద్ధమైన చట్ట లు అమల్లో ఉన్నాయని తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా పట్టాలు చేసుకొని కొంతమంది గిరిజనేతరులు అమాయకులు అయిన ఆదివా సీల భూములను కాజేయాలనీ ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. గిరిజనేతరులు పట్టాలు కలిగి ఉన్నంత మాత్రాన వారికీ హక్కులు లభించవని, అవి చట్ట పరి ధిలో ఉన్నాయా లేవా అనేది స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు నిర్ణయిస్తుందని మెమోరాండంలో పేర్కొన్నట్లు తెలియజేసారు. రాజకీయ, ఆర్థిక బలం కలిగిన వలస గిరిజనేతరులు విద్యలేని అమాయక ఆదివాసీల పైన తప్పుడు కేసులు పెట్టి పోలీస్ లను సైతం తప్పు త్రోవ పట్టించాలని చూస్తున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతి రావు దృష్టికి తీసుకెళ్లారు. గిర్గాని, కోనేరు రంగారావు రికమెండేషన్స్ ప్రకారం 8.70 వేల ఎకరాల గిరిజనుల సాగు భూమి అన్యాక్రాంతం అయిన ట్టు కమిషన్ నివేదిక ఇచ్చిందని అన్నారు. సివిల్ వివాదాల్లో ఆదివాసీల పైన ఎలాంటి కేసులు పెట్టరాదని ఎస్సై కొప్పుల తిరుతి రావు ని కోరినట్టు తెలి పారు. భూ వివాదాలల్లో ట్రెస్ పాస్ కేసులు కూడా గిరిజనుల పైన పెట్ట కూడ దు అని భద్రాచలం ఐటీడీ ఏ ప్రాజెక్ట్ అధికారి విపి గౌతమ్ ఐఏఎస్ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్పీ కార్యాలయాలనికి పంపినట్టు తెలిపారు. ఏదైనా సివిల్ వివాదాలు వస్తే మండల మెజిస్ట్రేట్ దెగ్గరకు వెళ్ళాలని ప్రజలకు చూపించాలని నర్సింహా మూర్తి కోరినారు. అనంతరం ఆయన వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనం యందు రైతుల తో సమావేశం ఏర్పా టు చేసి మాట్లాడుతూ అంకన్న గూడెం ఆదివాసీ రైతుల పైన ప్రతిసారి వలస గిరిజనేతరుడు తప్పుడు కేసులు పెట్టి వేదిస్తున్నాడని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏనాడైనా పార, పలుగు పట్టి పని చేయని వలస గిరిజనేతరుడు పదుల సంఖ్యలో ప్రభుత్వ భూములను కాజేసినట్టు ఆదివాసీలు ఆరోపిస్తున్నారని అన్నారు. రెవిన్యూ అధికారులు చట్ట విరుద్ధంగా వలస గిరిజ నేతరులకు పట్టాలు చేస్తూ ఉన్నారని మండిపడ్డారు. గిరిజన గిరిజనేతరుల మ ధ్య ఉత్పన్నం అయ్యే భూ సమస్యలను చట్ట పరిష్కరించాలని తహసీల్దార్ వేణు గోపాల్‌ని కోరినారు. కార్యక్రమంలో ఏఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహే ష్, అంకన్న గూడెం రైతులు మిడెం లక్ష్మయ్య, బొగ్గుల సురేష్ కోరినారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



**చెన్నూర్ జూలై 4 (జనంసాక్షి):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సిడి ఎంఐ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా మునిసిపల్ అధికా రులు, వైద్య సిబ్బంది సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉం చుకొని తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల గుర్తించి కంటి క్యాన్సర్ తదితర వ్యాధులకు పరీక్షల నిర్వహించి వ్యాధి లక్షణాలు ఏ విధంగా ఉన్నాయి అని నిర్ధారించి కార్మికులకు తగు సూచనలు సలహాలు ఇ చ్చి మందులు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముని సిపల్ సిబ్బంది,కార్మికులు వైద్య సిబ్బంది స్వయం సహకార సంఘాల మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభకు

# బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నెరడిగొండ జూలై4(జనంసాక్షి):** మండల కేంద్రం నుండి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున బోథ్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియం లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు బోథ్ నియోజకవర్గం పరిధిలో ఉన్న మండల ంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు సీనియర్ నాయకు లు యువకులు తదితరులు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ చలో హైదరా బాద్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

# కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



**నిర్మల్ బ్యూరో, జూలై 04 (జనంసాక్షి):** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడు కలు నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొముర య్య శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను నేటి తరం భావిప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు నరసింహ రెడ్డి, రమణ, సరోజ, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, ఇతర శాఖల ఉద్యోగులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలి



**నెరడిగొండ జూలై4(జనంసాక్షి):** విద్యార్థులో నైపుణ్యాలను గుర్తించి వారి సామర్థ్యాన్ని పెంపొందించాలని మండల విద్యాధికారి భూమారెడ్డి అన్నారు .శుక్రవారం రోజున మండలంలోని ఎంపీపీఎస్ పాఠశాలను మండల విద్యాధికారి భూమారెడ్డి సందర్శించి మధ్యాహ్నం భోజనం తీరును పరిశీలి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవి ష్యత్తు నిర్మాణానికి మూలస్తంభాలు.వారి భవిష్యత్ విజయానికి నైపుణ్యం అత్య ంత అవసరమని,చదువు పట్ల మక్కువ పెంచి,గుణాత్మక జ్ఞానాన్ని అభివృద్ధి చేసే విధంగా వారిని ప్రోత్సహించాలని, పాఠశాలలో పాఠ్యాం శాలకే పరిమితమయ్యే కాకుండా, నైతిక విలువలు నేతృత్వ సాంకేతిక పరి జ్ఞానం, సామాజిక బాధ్యతలపై కూడా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# నాలుగు కోడ్‌లు అమలు చేసి కార్మికులను కట్టు బానిసలు చేస్తారా

• ఏఐఎఫ్‌టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్




**భూపాలపల్లి, జూలై 4(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాకతీయ ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏ ఐ ఎఫ్ టు యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ. హిందుత్వ బిజెపి మోడీ ప్రభుత్వం,కార్మిక-కర్షక-రైతు-ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేక ంగా ఈ నెలా 9 తేదీనా దేశవ్యాప్తంగా జరగబోయే సమ్మెలో సంఘటిత. అసం ఘటిత.కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల న్నీటిని ,ప్రవేట్ ప్రైవేట్ పరం చేస్తూ అంబానీ,ఆదాని లాంటి మోడీ మిత్రుల కు దేశవ్యాప్తంగా .బొగ్గు పరిశ్రమలు. అడివిలో ఉన్న అపార ఖనిజ సంపాద ను అప్పగించేందుకు ప్రయత్నిస్తుదని ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కొడ్‌లను తీసుకు వస్తుందని బొగ్గు పరి శ్రమరక్షణకోసం సింగరేణిబొగ్గు గనులను కాపాడుకునేందుకు ఈ నెలా 9 వ తేదీ నా దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె పరిశ్రమల రక్షణకో సం,ఉద్యోగ భద్రతకోసం,అసంఘటిత కార్మికులకు నెలకు 26వేల రూపా యల వేతనం చెల్లించాలని, లేదా పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పుప్ర కారం సమాన పనికి సమానవేతనాలు చెల్లించాలని , కార్మిక వర్గం అనేక ఉద్యమాలు నిర్మించి తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నా 44 కార్మిక చట్టాలను.నాలుగు కోడ్‌లుగా అమలు చేస్తూ కార్మిక వర్గాన్ని కట్టు బానిస లుగా. చేసే విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సింగరేణి సంస్థ ను వేలంపాట పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారని. వేలం పాట లేకుండా సింగరేణి సంస్థను సింగరేణికే ఇవ్వాలని కార్మికులకు సొంతింటికల సాకారం చేయాలనికార్మికులకు ఇన్కమ్ టాక్స్.రద్దు చేయాలని.విజిలెన్స్‌లో ఉన్న మారు పేర్ల సమస్యను వెంటనే పరి ష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు నాయకులు రాయమల్లు ,కలే పెల్లి శంకర్,శివ దర్శన్, శంకర్ , రాజేశం పాల్గొన్నారు.

## మోక సర్వే చేస్తాం అంటున్న అధికారులు

• చిన్న కాలేశ్వరం కేనాలి నిర్మాణానికి భూములు ఇవ్వమనుటున్న రైతులు



**మహదేవపూర్, జూన్ 4 (జనంసాక్షి):** చిన్న కాలేశ్వరం కేనాలి నిర్మాణం పనులకు రైతుల యొక్క భూములను ఎంజాయ్ మెంట్ మోకా సర్వే చేసి జెండాలు పాతి కేనాలి నిర్మా ణానికి ఒక్కొక్క రైతు భూమి ఎంత పోతుందో మీకు తెలియపరచడం జరుగుతుందని మోకా సర్వే చేసి భూములు కోల్పోయిన రైతుల పేర్ల నమోదు లిస్టును జిల్లా అధికారులకు పంపిస్తామని రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు రైతులతో చెప్పడం జరిగింది. శుక్రవారం రోజున 200 మంది రైతులు కలిసి అధికారులను అడ్డుకోవడం జరిగింది. తెనాలి నిర్మాణానికి మా యొక్క పట్టా భూములను ఇవ్వమని మేము 40 సంవత్సరాల క్రితం నుండి మా యొక్క పంట చేన్లో బోర్ వేసి నీటిసౌకర్యంతో పంట పండించుకుంటున్నామని మాకు కేనాలి నీటితో ఏమి ఉపయోగం ఉండదని మేము మీకు భూములు ఇవ్వమంటూ ఈ యొక్క కెనాలీ పనులు నిలిపివేయాలని రెవిన్యూ ఇరిగేషన్ అధికారులతో రైతులు నేరుగా చెప్పడం జరిగిందన్నారు. అలాగే చిన్న కాళేశ్వరం కేనాలి నిర్మాణం కోసం అధికారులు బలవంతంగా రైతుల దగ్గర నుండి భూములను లాగుకుంటే ఊరుకునేది లేదని రైతులు అధికారులతో తేల్చి చెప్పడం జరిగిందన్నారు. రైతులు చెప్పిన విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని రెవెన్యూ అధికారులు రైతులతో అన్నారు. వారి వెంట పోలీసులు రైతులు ఉన్నారు.

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని

## కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్



**స్టేషన్ ఘన్పూర్, జులై 04 (జనంసాక్షి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బిజెపి చిల్పూర్ మండలఅధ్యక్షుడు గంటే ఉపేంద ర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా పలు సమస్యలు హోం శాఖ సహాయ మంత్రి దృష్టికి ఉపేందర్ యాదవ్ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్పూర్ మండలం సహా పరిసర గ్రామాల్లో అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కేంద్ర పథకాల అమలుపై విశేషంగా చర్చించ బడిందని తెలిపారు. నష్కల్ గ్రామ పరిధి నుండి ఉప్పుగల్ ఆకేరు వాగు మధ్య రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఈ రెండు గ్రామాల మధ్య ఒక బ్రిడ్జ్ కావాలని కోరారు. రాజావరం గ్రామంలో కస్తూరిబా గర్ల్స్ ప్రభుత్వ పాఠశా లకు ప్రహరీ గోడ కావాలని, ప్రజల తరపున మండలానికి కావలసిన వనరు లు, అవసరాలు మంత్రికి తెలియజేయడం జరిగిందన్నారు.బండి సంజయ్ ప్రజల అభివృద్ధి పట్ల కట్టుబాటు వ్యక్తం చేస్తూ, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కలిసి గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని అభిప్రాయపడ్డరు.

### రైలు రోకో కార్యక్రమానికి జాగృతి నాయకులు తరలిరండి




**శాయంపేట, జూలై 4(జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో జాగృతి రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ పిలుపుమేరకుజూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమానికి జాగృతి నాయకులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కవితక్క కేంద్రం పైన చేస్తున్న పోరు లో జాగృతి యువత ,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు గుడికందుల శివ దురిశెట్టి రేవంత్, ఇనుగాల వం శీ, శ్రీకాంత్, వంశీ పాల్గొన్నారు.

### కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం ఆభరణాల లెక్కింపు



**భీమదేవరపల్లి, జూలై 04(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో వీరభద్ర స్వామి ఆభరణాల లెక్కింపు ప్రక్రియలో భాగంగా శుక్రవారం స్వామి వారి ఆలయానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ జేఈవో అంజలి దేవి, వరంగల్ ఏసీ.రామాల సునిత సందర్శించారు. గతంలో ఆలయ ఈవో గా పనిచేసిన కుమ్మరి సులోచన బదిలీపై వెళ్లిన సమయంలో ఇక్కడకు వచ్చిన అధికారులకు ఆభరణాలు సరెండర్ చేయలేదు ఈ క్రమంలో ఆమె వద్ద ఉన్న లాకర్ కీలు పోయాయి దీంతో ఉన్నతాధికారుల ఆదేశా ల మేరకు పోలీసులు, రెవెన్యూ అధికారులు, సమక్షంలో యూనియన్ బ్యాంకు లోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానానికి చెందిన 67, 73,74, లాకర్లను పగులగొట్టారు. ఆలయంలోని మరో లాకర్‌ను సైతం పగులగొట్టి అందులో పదిల పరిచారు.మిశ్రమ బంగారం,వెండి ఆభర ణాలు లెక్కింపు భాగంగా వివరాలు వెల్లడిస్తామని దేవాదాయ ధర్మదాయ శాఖ జేఈఓ అంజలి దేవి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోలు రజిని కుమారి, ఉడుతల వెంకన్న,మారుతితో పాటు కిషన్ రావు,ఎండోమెంట్ ఇన్ స్పెక్టర్ ధరణికోట, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రాజు,అనిల్ కుమార్,ఈవో కిషన్ రావు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాసిల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**బచ్చన్నపేట,జూలై4(జనంసాక్షి):**బచ్చన్నపేట మండ లంనూతన తహ సిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రామానుజ చారిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకు లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు.ప్రజల భూసమస్యలపై ఎప్పుడు అందు బాటులో ఉం డాలని రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## వర్షాకాలంలో అంటురోగాలపై అప్రమత్తంగా ఉండాలి

• మెడికల్ ఆఫీసర్ సతీష్ కుమార్



**లక్షెట్టిపేట జులై 04 (జనంసాక్షి):** వర్షాకాలం నేపథ్యంలో అంటూ రోగాలు ప్రబలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని వెంకటరావుపేట పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ సతీశ్ కుమార్ తెలిపారు..శుక్రవారం రోజున జిల్లా వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు.. మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్, కంటి పరీక్షలు బీపీ షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.. కావున ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ మేరకు ఉచిత వైద్య శిబిరం లో. అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత శుభ్రతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ తో పాటు సూపర్వైజర్ శోభారాణి, అబ్దుల్ గాఫూర్, టి.మౌనిక, సిహెచ్. స్రవంతి, ఏఎన్ఎంలు నర్సమ్మ, శేర జ్యోతి, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

### ఫెర్టిలైసర్ సీడ్ మూమెంట్

## మానిటరింగ్ చేపట్టిన వ్యవసాయ అధికారి



**ఖానాపూర్ రూరల్ 4 జులై (జనంసాక్షి):** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం ఖానాపూర్ మండల వ్యవసాయ అధికారి జగదీశ్వర్ బాధనకుర్తి చెక్ పోస్ట్ వద్ద ఫెర్టిలైసర్ సీడ్ మూమెంట్ మానిటరింగ్ తనికులు చెప్పట్టారు.వాహనాల్లోతరలిస్తున్న యూరియా ,డిఏపి బస్తాలు రశీదుకు సరిగా ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు అయన అన్నారు.రైతులు గడ్డి మందు పిచికారీ చేసేటపుడు మాస్క్,హ్యాండ్ గ్లోవ్స్ ధరించి పిచికారీ చెయ్యాలి అని సూచించారు.


# రోశయ్య సేవలు మరువలేనివి

• అవోపా అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్



**లక్షేటిపేట,జులై 04(జనంసాక్షి):** దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివని లక్షేటిపేట యూనిట్ అవోపా అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవన ఆవరణలో రోశయ్య 92వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక దిక్సూచి అయిన రోశయ్య రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టాలలో ఉన్నప్పుడు గట్టెక్కించిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆర్థికశాఖ మంత్రిగా, ఆరోగ్య శాఖామంత్రిగా ఎన్నో సేవలందించారని అలాగే తమిళనాడు రాష్ట్రానికి గవర్నర్ గా సేవలందించిన చరిత్ర ఆయనది తెలిపారు. రోశయ్య వైశ్య సమాజానికే కాకుండా కులమతాల భేదం లేకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఆయన సేవల వలన ఎంతోమంది లబ్ధి పొంది ఉన్నత శిఖరాలకు అధిరోహించారన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యదర్శి గుండ ప్రభాకర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వోజ్జల రాజమౌళి, జిల్లా కోశాధికారి అక్కెనపల్లి రవీందర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు రాచర్ల సత్యనారాయణ, యూనిట్ గౌరవాధ్యక్షుడు పాలకుర్తి సుదర్శన్, అవోపా నాయకులు జిల్లా సత్తయ్య, నరేందుల భీమన్న, దొంతుల చంద్రశేఖర్, రావుల ప్రసాద్, కాసం కుమారస్వామి, బొద్దుకూరి సత్తయ్య, వజ్జల కృపాకర్, గుండ జగదీశ్వర్, గుండా సంతోష్,ఉత్తూరి జయం పాల్గొన్నారు.

# డిఎల్‌పి ఓ విచారణ



**ఖానాపూర్ జూలై 04 (జనంసాక్షి):** మండలంలోని బీర్నంది గ్రామానికి చెందిన అఖిల్ రెడ్డి తన ఇంటి పక్కన ఉన్న మురికి కాలువ విషయంలో ఇటీవల కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ డి ఎల్ పి ఓ అజీజ్ ఖాన్ ను విచారణకు ఆదేశించారు. శుక్రవారం అజీజ్ ఖాన్ బీర్నంది గ్రామంలో మురికి కాలువకు సంబంధించి విచారణ చేపట్టారు. ఓకే వైపు మురికి కాల్వ ఉన్న కారణంగా భారీ వర్షాలు కురిసిన సమయంలో అపరిశుభ్రత ఏర్పడి పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని ఇరువురికి డిఎల్పిఓ సూచించారు. అలాగే ఇంకుడు గుంతల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. డిఎల్‌పి ఓ వెంట ఎంపీ ఓ రత్నాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ లతోపాటు గ్రామస్తులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి పౌష్టికాహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ భోజనం చేసిన కలెక్టర్.



ఏటూరునాగారం, జులై 04(జనంసాక్షి) : గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందజేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిసరాలను పరిశీలించడంతో పాటు వంట గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ భోజనం చేశారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం తో విద్యార్థులు చాలా ఆనంద పడ్డారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు నిత్యం పరిశీలిస్తూ ఉన్నత చదువులు చదివే విధంగా నాణ్యమైన బోధన చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన మేరకు ప్రతిరోజు మెనూ పాటించాలని, సమయానికి ఆహారం అందించడంతో పాటు విద్యను బోధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించాలని, కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ క్షేత్రయ్య, తహసిల్దార్ జగదీశ్వర్, ఎంపిడిఓ కుమార్ యాదవ్, పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు ఈసం రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**మెరుగైన వైద్య సేవలు అందించాలి**

మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వైద్యుల పై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మిక తనిఖీ చేసి, హాస్పిటల్లోని, ఫ్యాజువల్టీ, పి ఎన్ సి, డెంగ్యూ వార్డులను పరిశీలించి, రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలు తీరును అలాగే మెనూ ప్రకారంగా అందజేస్తున్న భోజన సౌకర్యాన్ని రోగులను మొదలగు విషయాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థిని మృతిపై విచారణ జరిపించాలి



పర్వతగిరి, జులై 04 (జనం సాక్షి) : పరకాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకుని మరణించిన పదవ తరగతి విద్యార్థిని శ్రావణి మృతి పై విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని యొక్క తండ్రి ఉపాధ్యాయుల వేధింపుల కారణంగానే తన కూతురు మరణించిందని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు గారె జయరాజ్ జంగిలి యాకయ్య లు మాట్లాడుతూ విద్యార్థిని మృతి చెందిన అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని తరలించే ప్రయత్నం ప్రిన్సిపల్ ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు? విద్యార్థిని మృతిపట్ల అనేక అనుమానాలు ఉన్నాయని, విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. స్వేరోస్ వరంగల్ జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గాబొక్కల ప్రమోద్



పర్వతగిరి జులై 04 (జనం సాక్షి) : జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా పర్వతగిరి మండలం కొంకపాక గ్రామానికి చెందిన బొక్కల ప్రమోదు ను నియమిస్తూ జవహర్ బాల్ మంచ్ జాతీయ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ చైర్మన్ డాక్టర్ జి.వి హరి జీ, తెలంగాణ జాతీయ సమన్వయకర్త ఇంచార్జ్ డాక్టర్ శామ్యూల్ జార్జ్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రుషికేశ్ రెడ్డి లు ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొక్కల ప్రమోద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన జాతీయ, రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిబద్ధతకు నిదర్శనం కొణిజేటి రోశయ్య





జనగామ (ప్రతినిధి, జులై 4(జనంసాక్షి ): శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోశయ్యను స్ఫూర్తిగా తీసుకుని తనదైన శైలిలో పనిచేస్తూ, తోటి వారిని సమన్వయం చేసుకుంటూ అందరి మన్నన లు పొందాలన్నారు. సమస్యలను సులువుగా పరిష్కరించడం ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, డీజీఎంలు ఎస్ అనిల్ కుమార్, రాజన్న,శిరీష రెడ్డి,ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, జిఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు...



చెన్నారావుపేట, జూలై 4(జనం సాక్షి): స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్, సీనియర్ సిటిజన్స్, జాగృతి పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అందించిన సేవలను కొనియాడారు.స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఇంచార్జి బాల్నె వెంకన్న, మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, బానోతు గణేష్, హంస విజయ రామరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, జున్నుతుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ సంఘం మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, పత్తి అనంతరెడ్డి, గట్ల కృష్ణయ్య, నరసింహా రాములు, ఉపేంద్ర చారి, ఎర్ర మల్లయ్య, ముదురుకోళ్ల బిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**



ములుగు ప్రతినిధి, జులై 04(జనంసాక్షి) : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శ్రీ దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమి కోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణం, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్, నరిగె రాజుకుమార్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, సాంబయ్య జిల్లా కురుమ సంఘం ఉప అధ్యక్షుడు, యారా మల్లయ్య, గోవింద రాజుకుమార్ కురుమ యువ చైతన్య అధ్యక్షుడు, నరిగె సంపత్ ములుగు మండల అధ్యక్షుడు, రాసా కుమార్ ములుగు జిల్లా కోశాధికారి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, బిసి కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట జూలై 4 ( జనం సాక్షి):** ప్రజలపై అణిచివేత దోపిడీ చేస్తున్న నిజాం గుండెల్లో భయం పుట్టించినవాడు దొడ్డి కొమురయ్య అని సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించినటువంటి దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**మహబూబాబాద్ బ్యూరో, జులై 04(జనం సాక్షి):** తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల దిలీప్ యాదవ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, నేతుల వెంకన్న యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా గోవర్ధన్ యాదవ్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల వెంకట్ యాదవ్ లు పాల్గొని సమావేశం అనంతరం కోర్టు ప్రాంగణంలో గల అమరవీరుల స్తూపంకు గల దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించిన తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కమిటీ పాల్గొన్నారు.

**వరంగల్ ఎంజీఎం, జూలై 4 (జనంసాక్షి):** మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని కొనసాగిద్దామని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ అన్నారు. ఖిలా వరంగల్ మధ్య కోటలోసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి, రాజేందర్ నగర అధ్యక్షులు ఎర్ర జయబాబు, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, గద్దల ప్రభాకర్, బండి పి వై ఎల్ నాయకులు హరిబాబు కుమార్, మన్నె నారాయణ రాజు, ఎండి ఖాన్, సుద్దాల వీరన్న, ఏలియా ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**సిఐ అబ్బయ్య**



బచ్చన్నపేట జూలై 4 (జనం సాక్షి) : ప్రజలు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నర్మెట్ట సీఐ అబ్బయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో స్థానిక ఎస్సై ఎండి హమీద్ తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కరెంటు విషయంలో జాగ్రత్త పాటించాలని తగు సూచనలు గ్రామపంచాయతీ సిబ్బంది ఇవ్వాలని దొంగతనాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని గ్రామ ప్రజలు జాతర సహాయంతో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు పలువురుపై కేసులు

**గంగారం జులై 4 (జనంసాక్షి):** వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు మరియు మహబూబాబాద్ డిపిఈఓ బి కిరణ్ ఆదేశాల మేరకు గంగారం మండలం కామారం, మామిడిగూడెం దుబ్బగూడంలలో నాటు సారా అమ్మకందారులు తయారీ కేంద్రాలపైదాడులు జరపడం జరిగింది. ఈ దాడులలో 20 లీటర్ల నాటసారాను స్వాధీనం చేసుకుని, 500 లీటర్ల బెల్లం పానకమును ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది అలాగే తొమ్మిది మంది అనుమానితులను గంగారం తహసిల్దార్ శ్రీ బాదావత్ బాలకిషన్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. కేసు నమోదు అయిన వారు అలాగే బైండోవర్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.మామిడిగూడెంకు చెందిన చెన్నూరి కృష్ణమూర్తి, జనగం వెంకటేశ్వర్లు, పైరి చుక్కయ్య, గంధర్ల పాపయ్య, గందర్ల లక్ష్మి, జనగం లక్ష్మి, జనగం బుచ్చక్కరామ టెంకి శ్రీనివాస్, అను ఎనిమిది మందిని మరియు కామారం కు చెందిన గడ్డి నవీన్, మహేష్ అను ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగినది. ఈ దాడులలో గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి గూడూరు ఎక్సైజ్ ఎస్సై ఎస్ రాజేశ్వరి మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ ఎస్సై ఆర్ కిరీటి అలాగే గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, మహబూబాబాద్ టాస్కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సీఐ మామిడిగూడెం,దుబ్బగూడం గ్రామాలకు చెందిన మహిళలను సమావేశపరిచి నాటు సారాకు సంబంధించిన దుష్ఫలితాలను వివరించడం జరిగింది సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారుల పై నిఘా పెంచామని, నాటుసారా తయారు చేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటుసారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబ డతాయని అన్నారు.విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకు ంటామన్నారు.



# దొడ్డి కొమురయ్య అమరత్వ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య

**స్టేషన్ ఘనపూర్, జూలై 04 ( జనంసాక్షి ):** దొడ్డి కొమురయ్య అమరత్వ స్ఫూర్తితో ప్రజా పోరాటా లు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్య రాలు ఇర్రి అహల్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఇర్రి అహల్య హాజరయ్యారు. దొడ్డి కొమర య్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ నాడు జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్ర లోనే సువర్ణ అక్షరాలచే లిఖిపబడిందన్నారు. పోరాటం లో తొలి అమరుడుగా దొడ్డి కొమురయ్య అమరత్వం పొందాడన్నారు నాడు కడవెండిలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజా ర్యాలీ జరుగుతా ఉంటే దొరసాని జానకమ్మ గుండాలు ర్యాలీ పై గుండాలు కాల్పులు జరిపితే దొడ్డి కొమురయ్య అమరత్వం పొందాడని అన్నారు. ఆనాటి నుంచి ఆంధ్ర మహాసభ సాయుధ పోరాట పిలుపు ఇవ్వడంతో తెలంగాణ వ్యాప్తంగా భూస్వామ్య గుండాలను తరిమికొట్టడానికి గ్రామ దళా లు ఏర్పడ్డాయని దాని ఫలితంగా రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభించి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని వేల గ్రామాలను భూస్వాముల నుండి గ్రామ రాజ్యాలుగా ఏర్పడ్డాయన్నారు. నేడు కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందని అన్నారు నాలుగు లేబర్ కోడ్ బిల్లుల ను తెచ్చి కార్మికుల పొట్ట కొడుతుందన్నారు.ఈ




కార్యక్ర మంలో సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, బహుజన నాయకులు అక్కేనపల్లి వెంకటేశ్వర్లు, కత్తుల రాజు, తోడెంగల ఐలయ్య, చిలుముల్ల భాస్కర్, పోగుల సుధాకర్, పొలసు పద్మాకర్, శాతపురం రవి, తదితరులు పాల్గొన్నారు.జనగామ జిల్లాకు దొడ్డి కొమ రయ్య పేరు పెట్టాలని సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు.చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దొడ్డి కొమ రయ్య 79 వర్ధంతి గ్రామ కార్య దర్శి పోలు సంపత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గద్ద కుమార్,ఉరడి రవి, పోలు శ్రీనివాస్, సాదం రామ రాజు,నారబోయన బిక్షపతి, ముడిక బీమయ్య, ఉరడి బుచ్చిరాజ్ పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో కొన్ని లక్షల మొక్కలు నాటాం

- భూపాలపల్లి ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, జూలై 4(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో తెలంగాణ 76 వ వన మహోత్సవం కార్యక్రమాన్ని భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి కావూరు మారుతి ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల సుభాష్ కాలనీ రామాలయం గుడి పరిసరాలలో నిర్వహించగా దీనికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జియం మాట్లాడుతూ. భూపాలపల్లి ఏరియా లో చాలా భూభాగం లో పచ్చదనం కనబడేలా వృక్షసంపధను వృద్ధి చేసేందుకు కొన్ని లక్షల మొక్కలు నాటమని అన్నారు. హరితహారం లో చాలా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మానవ జాతిని మనుగడకు మొక్కలను పెంపొందించుకోవలసిన భాధ్యత మనందరిదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర ,అధి కారులు మాటూరి రవీందర్,ఎస్ జోతి, పోషమల్లు,రవి కుమార్, సురేఖ, రజిని, సైలెంద్ర కుమార్, మురలీ మోహన్,అధికారులు కాలనీవా సులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్‌కు నడుస్తున్న టాటా మ్యాజిక్‌లపై ఆటోపై చర్య తీసుకోవాలీ

- భూపాలపల్లి జయశంకర్ జిల్లా ఆర్టీవో కీ వినతి పత్రం
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి, జూలై 4(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఆర్టిఓ కీ మొగుళ్లపల్లి మండలంలోని ప్రైవేట్ స్కూళ్ళో రూల్స్ కు విరుద్ధంగా నడుస్తున్న టాటా మ్యాజికులపై ఆటోలపై చర్యలు తీసుకొని వాటిని రద్దు చేయాలని ఆర్టీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ.మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లిలో మూడు ప్రైవేటు విద్యాసంస్థలకు ఇప్పలపల్లిలో ఒకటి ప్రయివేట్ విద్యా సంస్థకు మండల కేంద్రంలో ఒకటి ప్రైవేటు విద్యా సంస్థకు ఈ నాలుగు ప్రైవేట్ విద్యా సంస్థలకు 25 టాటా మ్యాజికులను వస్తున్నాయి ఒక ఆటో నడుస్తుంది వీటికి ఎలాంటి ఇన్సూరెన్స్ కాగితాలు పొల్యూషన్ సర్టిఫికెట్స్ డ్రైవర్ కు లైసెన్సు లేని పరిస్థితి ఉన్నది విద్యార్థులను స్కూలుకు తీసుకుపోతున్న క్రమంలో ఏదైనా ప్రమాదం జరుగుతే నష్టపోయేది విద్యార్థుల తల్లిదండ్రులు తప్ప వెహికల్స్ యజమాన్యం గాని స్కూల్ యజమాన్యం గాని ఎలాంటి పరిస్థితుల్లో నష్టపోయే పరిస్థితి లేదు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే టాటా మ్యాజి కులపై చర్యలు తీసుకొని ఆటోలపై చర్యలు తీసుకొని వెంటనే వెహికల్స్ నిలిపివేయాలని కోరుతున్నాం లేని ఎడల ఆర్టీవో స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేస్తా ఉన్నాం ఐసా విద్యార్థి సంఘం జయశంకర్ జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్,ఏఐసీసీటుయు జిల్లా కార్యదర్శి కన్నూరి డానియల్, అనిల్ పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో విద్యహక్కు చట్టాన్ని అమలు చేయాలి

- అంబేద్కర్ యువజన సంఘం మండలఅధ్యక్షులు శనిగరపు రాజేందర్



**గణపురం,జులై 04(జనంసాక్షి):** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారంఅంబేద్కర్ భవనం వద్ద ప్రైవేటు పాఠశాలల్లో విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు 25% ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన ఆర్టికల్ 12 (1) సి విద్య హక్కు చట్టం ప్రకారం 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు గల పేద పిల్లలకు ఉచిత విద్య అందించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2009 నుండి అమలులోకి తేవడం జరిగిందని ఈ విద్య హక్కు చట్టాన్ని ప్రతి ప్రైవేటు పాఠశాల బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు కట్ల శంకరయ్య,దూడపాక దుర్గయ్య, అంబేద్కర్ వాదులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, దూడపాక శ్రీనివాస్ ,మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి సైదుల్, గడ్డం సదయ్య,చిలువేరు దయాకర్, ఊరడి మురళి, రత్నం రామకృష్ణ, శనిగరపు ఆనందం, ఎండి లాలు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరుగా సేకరించండి

- పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**వరంగల్ ఎంజీఎం, జూలై 4(జనంసాక్షి):** తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.మహా నగర పాలక సంస్థ వరంగల్ ప్రాంతం లోని పోతన నగర్‌లో నిర్వహిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్‌ను కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు అవసరం మేరకు యంత్రాలకు మరమ్మతులు చేయించేలా చూడాలని ట్రాన్స్ ఫర్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్వచ్ఛ ఆటోలు తడి పొడి చెత్త ను వేయడానికి వీలుగా వేరుగా కంపార్ట్మెంట్లు ఉండేలా చూడాలని ఖచ్చితంగా ప్రజల నుండి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించేలా ప్రోత్సహించి అవగాహన కలిగించాలని ట్రాన్స్ఫర్ స్టేషన్‌ను మరింత బలోపేతం చేసి చెత్త తరలి ంపులో వేగం పెరిగేలా చూడాలని కమిషనర్ అన్నారు. సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఏఈలు సంతోష్ కుమార్, ఫణి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్, రాజ్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, జూలై4(జనంసాక్షి):** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో గ్రామస్థాయి నేతలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. శుక్రవారం మండలంలోని 30 గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు వాహనాలలో హైదరాబాద్ కు తరలిపోయారు. ఈ వాహన ర్యాలీని చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, చెవ్వ వెంకటేశ్వర్లు, రూపిక శ్రావణ్ కుమార్, బాదావత్ మేగ్యా నాయక్, గూడ మహేందర్, చీర అశోక్, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 7న నిరసన కార్యక్రమం

- **ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి**



**ములుగు ప్రతినిధి,జూలై 04(జనంసాక్షి):** కాంగ్రెస్ నాయకుల అరాచకాలు అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తున్న గొంతుకల అణచివేతలపై పత్రిక విలేకరులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఈనెల 7న ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టి తీరుతామని ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ఒక ప్రకటనలు తెలిపారు.కాంగ్రెస్ నాయకుల వేధింపుల కు నియోజకవర్గంలో ఇప్పటికీ ముగ్గురు బలిదానం అయ్యారు. ఇందిర మ్మ ఇండ్లు రాలేదని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, పోలీసులు బెదిరింపులకు గురి చేసినందుకు గాను ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ చుక్క రమేష్ కుటుంబానికి అండగా ఏటురునాగారం నుండి వస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం తప్పు చేయని మంత్రి ధనసరి అనసూయకు భయమెందుకు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమలకు నిరసనగా ఈనెల 7న చేపట్టబోయే కార్యక్రమానికి పర్మిషన్ కోసం దరఖాస్తు చేయగా గంట వ్యవధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేయడం ప్రజాసామ్యాన్ని కూని చేయడమేననిఅని అన్నారు. మంత్రి సీతక్క భయంతోనే అధికారుల మీద ఒత్తిడి తీసుకువచ్చి సిటీ యాక్ట్ అమలు చేపించడం, ప్రజాస్వా మ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజాస్వామ్య బద్ధంగా ములుగు జిల్లా ప్రజల స్వేచ్ఛ కోసం బిఆర్ఎస్ పార్టీ శాంతియుతంగా ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టుతాం,కాంగ్రెస్ నాయకుల అవినీతి పైన వార్తలు రాసిన పత్రికా విలేకరుల మీద భౌతికంగా దాడులు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక దందాలు అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు, ప్రశ్నించిన వారి పైన దాడులు ములుగు నియోజక వర్గంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్నవనీ,కాంగ్రెస్ పార్టీ నాయ కుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ ను, జర్నలి స్టులను వేధిస్తూ కేసులు పెడుతూ, భౌతిక దాడులు చేస్తూ భయపెడుతున్న పోలీసు లకు కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ఈ నెల 7న ప్రజా నిరసన కార్యక్రమం ములుగు జిల్లాలో చేసి తీరుతామని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఆత్మ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆమె కోరారు.

### ఎర్రబెల్లి దయాకర్ రావు

## 70వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి



**పర్వతగిరి జులై 04(జనంసాక్షి):** పర్వతగిరి మండలంలో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అరటి పండ్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ , మండల ఎన్నికల ఇంచార్జి జేరిక రమేష్, బుద్దే వెంకన్న, మాజీ జెడ్పిటిసి లునవత్ పంతులు , ఏయంసి మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ జిల్లా రైతుబంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ మండల రైతుబంధు కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, మండల ఇంచార్జి లు నేరెళ్ల రాజు, వీర బిక్షప తి,మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మట్టపెల్లి లావణ్య,మాజీ సర్పం చులు ఏర్పుల శ్రీనివాస్,అమడగాని రాజు యాదవ్, గోనే సంపత్ మట్టపెల్లి చిన్న మాధవరావు తౌటి దేవేందర్, చౌటపల్లి మాజీ సొసైటీ చైర్మన్,గంధం బాలరా జు చింతల శ్రీనివాస్, బూర శ్యామ్, మాజీ ఉపసర్పంచ్ దర్శోజు దేవేందర్, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు భూక్య రవి, సూర రమేష్, బోట్ల కిష్టయ్య, జూలపెల్లి దేవేందర్ రావు, బాల్లే వెంకట్ రాజు, మాజీ సర్పంచ్ సాయిలు, భూక్య వీరన్న, జంగిలి బాబు, జంగిలి యాకయ్య, పెర్వరం రతన్ బాబు, మసాని వెంకట్, పిట్టల రాజు, దొమ్మటి రాజు,భూక్య వీరన్న, మేరుగు వెంకన్న, సినపెల్లి అజయ్, ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ నాయకులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఎంఆర్ పిఎస్ తాటికొండ నూతన కమిటీ ఎన్నిక



**స్టేషన్ ఘన్పూర్, జూలై 04 (జనంసాక్షి):** ఎంఆర్పిఎస్ సంస్థగతనిర్మాణంలో భాగం గా మండలం లోని తాటికొండ గ్రామంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షు లు గుర్రం నవీన్ మాదిగ ఆధ్వర్యం లో, మాదిగ కుల పెద్దలు, యువకుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమనికి జనగాం జిల్లాఇంచార్జి తోకల చిరంజీవి మాదిగ పాల్గొని మాట్లా డుతు ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకోసం 30 యేండ్లుగా మాదిగ ఉద్యమం చేసి వర్గీకరణ సాధించుకున్న సంద ర్బంగా వర్గీకరణ ఫలాలు జాతి విద్యార్థి, యువకులు వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంఆర్పిఎస్ స్థాపించి 30యేండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జులై 07న 31వ ఆవిర్భావ దినోత్సవన్నీ ఘనంగా నిర్వహించుకోవాలని మాదిగ కులం అంత పండగ వాతావరణంలో జరుపుకో వాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జి నలిమేల నాగరాజు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు చాలా ఏలియా మాదిగ,మండల అధ్యక్షుడు గాదె శ్రీధర్ మాదిగ పాల్గొన్నారు. అనంత రం ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ నిర్మాణం అందరి సమక్షంలో జరిగింది. అధ్యక్షుడిగా మారపాక సంపత్ మాదిగ, ప్రధాన కార్య దర్శిగామారపాక నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షుడుమారపాక ఎల్లస్వామి మాదిగ,అధికారప్రతినిధి అనంతపురం ఈశ్వర్ మాదిగ, కార్యదర్శి మారపాక సుధాకర్ మాదిగ,సహాయకార్యదర్శి మారపాక బాబుమాదిగ, కార్యవర్గ సభ్యులు నల్ల ప్రమోద్ మాదిగ, యాద గిరి,మారపాక యాకయ్య, మారపాక శ్రీనివాస్(ఎస్టీఆర్)లను ఎన్నుకున్నారు.

## ఇంకుడు గుంతలపై అవగాహన కల్పించాలి

- **రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకన్న**



**స్టేషన్ ఘన్పూర్,జూలై 04(జనంసాక్షి):** గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించా లని స్టేషన్ ఘన్పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి ఎస్ వెంకన్న అన్నారు.డివిజన్ కేంద్రంలో మన జిల్లా మన నీరు కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఘన్పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డిఎస్ వెంకన్న శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాల య ఆవరణలో ఇంకుడుగుంతల ఏర్పాటుకార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ డివిజనల్ లోని అందరూ గ్రామ ప్రజలు వారి యొక్క ఇంటి ఆవరణలో తప్పని సరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవా లని అన్నారు. అలాగే భూ గర్భ జలాల అభివృద్ధికై గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, అందరూ కూడా గ్రామాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటు విషయం లో గ్రామాల్లోని ప్రజలకు అవగాహ న కల్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్థాయి ఉద్యోగులు ప్రజలకు ఇంకుడు గుంతల నిర్మాణం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు,డిజిటల్ రెవెన్యూ అధికారి టి క్రాంతి కుమార్, డిటి సునంద, సిసి డి ఉపేందర్,ఆర్ఐలు శ్రీకాంత్, సతీష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల కోసమే కాంగ్రెస్ నాయకుల శంకుస్థాపనలు



**నల్లబెల్లి, జూలై 04 (జనంసాక్షి):** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల కోసమే కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపనలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సారంగ పాణి మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంజూరు చేయించిన 14 బీటీ రోడ్ల పనులను ప్రారంభించవలసిన బాధ్యత ఎమ్మెల్యే పై ఉన్నదని నిలదీశారు. పోడు సాగు చేసుకుంటున్న గిరిజన ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాదారులకు వెంటనే కరెక్ట్ కలెక్షన్ అందించాలని డిమాండ్ చేశారు. కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ పనులను వెంటనే ప్రారంభించి మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.గత ప్రభుత్వంలో మంజూరు చేయించిన అభివృద్ధి పనులను ఇప్పటివరకు ప్రారంభించకపోవడం బాధాకరమ న్నారు. ఇప్పటికైనా మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివా స్ గౌడ్, క్లస్టర్ బాధ్యులు ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, నానబోయిన రాజారాం, ఊరిటీ అమరేందర్, పాండవుల రాంబాబు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన : కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట,జూలై 4(జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామా నికి చెందిన యాట వెంకటేశం అనారోగ్యంతో సిద్దిపేట లోహిత్ సాయి హాస్పిటల్లో చేరిన విషయం తెలిసిన వెంటనే ఆపదలో ఆదుకునే ందుకు ముందు ఉండే సామాజికవేత్త. గ్రామ ఆపద్బాంధవుడు కోడూరు శివకు మార్ గౌడ్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి రోగిని అతని కుటుంబ సభ్యు లను పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబ సభ్యుల కు భరోసా కల్పించి వైద్య ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి మెరుగైన చికిత్స కోసం ఎలాంటి సాయం అయినా అందిస్తానని భరోసా ఇచ్చారు.ఆర్థిక సాయం అందించినందుకుగాను కుటుంబ సభ్యు లు కృతజ్ఞతలు తెలిపారు.అతనితో పాటు తేలు శ్రీనివాస్ ఉన్నారు.

### అటెండర్ ద్వారా

## లంచం తీసుకుంటున్న డిప్యూటీ తాసిల్దార్

- **పట్టుకున్న ఎసిబి అధికారులు**



**చెన్నూర్ జూలై,4(జనంసాక్షి):** కోటపల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్ ద్వారా డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కుమార్ లంచం తీసుకుంటుండగా డి.ఎస్.పి అదిలాబాద్ ఏసిబి పట్టుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఏసీబీ మధు మాట్లాడుతూ తాసి ల్దార్ కార్యాలయంలో పట్టాదారు పాసుబుక్ రైతుకావాలని అడగ డంతో పదిహేను వేల రూపాయల డిమాండ్ చేయడం జరిగిందని తెలిపా రు. శు క్రవారం తహసిల్ ఆఫీస్కి వెళ్లి నా దగ్గర అన్ని రూపాయలు లేవు 10000 రూపా యలు ఇస్తాను అని చెప్పి అటెండర్కు ఇస్తున్న సమయ ంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు తెలిసిపోవడం జరిగిందని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.


## సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి




**ఖానాపూర్ జూలై 04 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ సభ్యులు ఇటీవలే కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ ను కలిసి వివరించాలని సూచించడంతో జెసి సభ్యులు శుక్రవారం తహసీల్దార్ సుజాతను కలిశారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ సుజాత 110 ఎకరా లలో సర్వే సాధ్యమైనంత త్వరగా చేపడుతామని, సంబంధిత నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలియజేసినట్లు జేఏసీ కన్వీనర్ నంది రామయ్య తెలిపారు. అధికారులు ఇచ్చిన మాటకు కట్టుబడి త్వరితగతిన సర్వే చేపట్టి పూర్తి వివరాలను వెల్లడించనట్లయితే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. తహసిల్దార్ ను కలిసిన వారిలో జేఏసీ గౌరవ అధ్యక్షుడు సాగి లక్ష్మణ రావు, కో కన్వీనర్లు ఆకుల శ్రీని వాస్, బీసీ రాజన్న, కొండాడి గంగారావు, ప్రధాన కార్యదర్శి కాశవేణి ప్రణ య్, కోశాధికారి ఎనుగందుల నారాయణ లతోపాటు ముఖ్య సలహాదా రులు తోట సుమిత్, కొక్కుల ప్రదీప్, గౌరీకర్ రాజు, రవీందర్, మహేంద ర్, రాజు, నరేంద్రనాథ్, ఉన్నారు.

### ప్రభుత్వ డబల్ బెడ్ రూమ్‌లో

## మురికి కాల్వలతో రోడ్లు నిండి ప్రజలకు ఇబ్బంది



**సారంగాపూర్,జూలై4(జనంసాక్షి):** ఎల్లాపెల్లి కలెక్టర్ ఆఫీస్ ముందర ప్రభుత్వ డబల్ బెడ్ రూమ్ వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు ఎక్కువయి దాని ద్వారా ప్రజలు అనారోగ్యంగా పాల్పడుతున్నారని కాలనీ వాసులు వాపోయారు.అధికారులు స్పందించి ప్రజలను అనారో గ్యం బారీన పడకుండా కాపాడాలని ముస్లిం సంఘ అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు.డబల్ బెడ్ రూమ్‌లో రోడ్లు సరిగా లేకపోవడం వల్ల వర్షపు నీరు నిలువాయి నీళ్లు కాలుషితమై ఎన్నో రోగాలకు దారితీస్తు న్నాయి కావున రోడ్లమీద మొరం వేసి ప్రజల నడవడికకు రోడ్లను మరమ్మతు చేయాలని తెలిపారు. ఇందులో డబల్ బెడ్ రూమ్ బాధిత యువకులు ఇక్బాల్, హమీద్, మోబీన్,,హుస్సేన్ మెమన్, సొసైటీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హాసిని, సభ్యులు ఉన్నారు.